క్లుప్తంగా

వారపు సంతలో ప్రజలకు భోజనాలు



పాకాల: స్థానిక వారపు సంతలో సోమవారం రైతులు, వ్యాపారులు, ప్రజలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా భోజనాలు పెట్టారు. ప్రజలు, రైతులు, వ్యాపారులు ఆకలితో అల మటించకూడదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే చెవి రెడ్డి భోజనాలు పెడుతున్న విషయం తెలిసిందే.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని సోమవారం తెలంగాణ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, సినీ నటుడు మాధవన్, సైంటిస్ట్ నంబి నారాయణన్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, సినీ నిర్మాత శేషగిరిరావు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలి

పాకాల: పాఠశాలల్లో పని చేసే ఆయాలు రోజుకు మూడు సార్లు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఎంఈవో బాబ్జీ తెలిపారు. ఆయన సోమవారం ఎమ్మార్సీలో ఆయాలకు మరుగుదొడ్లు శుభ్రం చేసే సామగ్రి అందజేశారు. ఆయాలకు ప్రతి నెలా రూ.6000లను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల హెచ్‌ఎంలు ప్రతిరోజూ మరుగుదొడ్ల ఫొటోలను ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

పేదలకు అన్నదానం



తిరుపతి కల్చరల్: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ఆధ్వర్యంలో సోమవారం రుయా వద్ద 2 వేల మంది పేదలకు అన్నదానం చేశారు. మల్లారపు మధు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అని తెలిపారు. ఎస్సీ విభాగం నేతలు రాజేష్, కుమార్, బాల, నాగేంద్ర, గిరి, వెంకటరమణ, కుసుమకుమారి, ప్రసాద్ పాల్గొన్నారు.

హ్యాకర్‌ను చితకబాదిన విజిలెన్స్ అధికారి



గాయాలు చూపుతున్న హ్యాకర్ వెంకీ

తిరుమల: తినుబండారాలు విక్రయించే హ్యాకర్‌ను విజిలెన్స్ అధికారి చితకబాదిన ఘటన సోమవారం తిరుమల నారాయణగిరి షెడ్లలోని క్యూలో చోటు చేసుకుంది. తిరుపతికి చెందిన వెంకీ తిరుమలలోని నారాయణగిరి షెడ్ల ప్రాంతాల్లోని క్యూలో భక్తులకు బిస్కెట్లు, తినుబండారాలు విక్రయిస్తూ జీవిస్తున్నాడు. అతనికి టీటీడీ నుంచి హ్యాకర్ లైసెన్స్ లేదు. దీన్ని గుర్తించిన విజిలెన్స్ అధికారి అతన్ని పోలీసు లాఠీతో చితకబాదాడు. బాధితుడు నడవలేని స్థితికి చేరుకుని మీడియాకు సమాచారం అందించాడు. బాధితుడు మాట్లాడుతూ క్యూలో ఉన్న భక్తులకు అనధికారికంగా తినుబండారాలు విక్రయిస్తే విజిలెన్స్ అధికారులు శ్రీవారి కానుకకు రూ.2,500 వరకు, లేదా కేసులు పెడతారని పేర్కొన్నాడు. సదరు అధికారి తనను దారుణంగా కొట్టారని, తప్పుచేసి ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కన్నీటి పర్యంతమయ్యాడు. దీనిపై సదరు అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

రోడ్ల నిర్మాణంతోనే తిరుపతి అభివృద్ధి



22వ డివిజన్‌లో శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి తుడా: సౌకర్యవంతమైన రోడ్లతోనే అభివృద్ధి సాధ్యమని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం నగర మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలిసి తిరుపతి నగరం 22, 50వ డివిజన్లలో ఏర్పాటుచేసిన నాలుగు సీసీ రోడ్లను ప్రారంభించారు. భూమన మాట్లాడుతూ రహదారులే అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తాయన్నారు. తిరుపతిలో రహదారుల సమస్య ప్రజల్ని దశాబ్దాలుగా వేధిస్తోందన్నారు. పాలకులకు ముందు చూపులేకపోవడం, తిరుపతి భవిష్యత్‌ను విస్మరించడమే ఇందుకు కారణమన్నారు. ఆ లోటును అధిగమించేందుకు ఉద్యమ తరహాలో రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి దశ మారబోతోందన్నారు. అభివృద్ధి పనులతో కొత్త తిరుపతి ఆవిష్కృతం కానుందన్నారు. మేయర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ సుమారు రూ.1.20 కోట్లతో 22వ డివిజన్ గాయత్రీ నగర్, మునిరెడ్డి నగర్‌లో రెండు సీసీ రోడ్లు, 50వ డివిజన్ శ్రీనగర్ కాలనీ, శ్రీరామ ఆలయం వద్ద మరో రెండు సీసీ రోడ్లు పూర్తికావడంతో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె.బాబు, 22వ డివిజన్ కార్పొరేటర్ సునీత, 50వ డివిజన్ కార్పొరేటర్ బోకం అనీల్ కుమార్, కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, నాయకులు డిష్ చంద్ర, తిమ్మారెడ్డి, గౌరి, రెడ్డిరాణి, తలారి రాజేంద్ర, పాముల రమేష్‌రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అనకొండ చంద్రబాబు



మాట్లాడుతున్న మల్లం రవిచంద్రారెడ్డి

తిరుపతి కల్చరల్: చంద్రబాబునాయుడు అవినీతి అనకొండ అని, ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ నిధులు రూ.371 కోట్లను దోచుకుని అరెస్టయితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందంటూ టీడీపీ నేతలు గగ్గోలు పెట్టడం విడ్డూరమని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ మండిపడ్డారు. వారు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎన్‌టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కున్న దుర్మార్గుడు చంద్రబాబు అని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల సొమ్మును ఇష్టానుసారం దోచుకున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆర్.అజయ్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు తన రాజకీయ జీవితమంతా దోపిడీ, వెన్నుపోట్లతోనే సాగిందన్నారు. దోచుకున్న ప్రసల డబ్బును ఏమి చేశారో చంద్రబాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రాబాబు కుంభకోణంపై పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. చేసిన పాపాలు పండి చంద్రబాబు నేడు చట్టానికి చిక్కారని, ప్రజల్ని తప్పుదారి పట్టించేలా టీడీపీ నేతలు రాద్ధాంతరం చేయడం శోచనీయమని తెలిపారు. సమావేశంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, నేతలు దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తాళ్లూరి ప్రసాద్, చిన్న, గురవయ్య పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. తమ డివిజన్‌లో సచివాలయ అమినెటి సెక్రటరీ సరిగా విధులు నిర్వహించడం లేదని, ప్రజా ఫిర్యాదులను పట్టించుకోవడం లేదని 41వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె సిబ్బందితో మాట్లాడి సక్రమంగా పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, స్పందనకు 29 ఫిర్యాదులు వచ్చినట్టు కమిషనర్ తెలిపారు. ఆమె డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కెపిఎల్ వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు పనుల పరిశీలన

ఈ నెల 18న ప్రారంభించనున్న శ్రీనివాస సేతు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం స్మార్ట్ సిటీ ఎండీ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని, ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఎయికామ్ ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి పాల్గొన్నారు.

రాధాకృష్ణులకు పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని నడవలూరులో వెలసిన రాధాకృష్ణుల ఆలయంలో సోమవారం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సారె సమర్పించారు. ఆయన మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి, అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కవిత, నాయకులు భానుకుమార్‌రెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, రాజేష్, గిరిధర్‌రెడ్డి, కోటి యాదవ్, వెంకటముని యాదవ్, రమేష్ యాదవ్, పార్థసారథి, వినోద్ పాల్గొన్నారు.

కస్టమర్లతో మర్యాదగా నడుచుకోవాలి

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో వస్తువులను ఇతర ప్రాంతాలకు పంపించడానికి వచ్చే వినియోగదారులతో మర్యాదగా నడుచుకోవాలని డీపీటీవో చెంగల్‌రెడ్డి కార్గో ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఆయన సోమవారం తిరుపతి బస్టాండ్‌లోని కార్గో ఏజెన్సీని కొత్తవారికి టెండర్ల ద్వారా అప్పగించారు. ఈ సందర్భంగా తిరుపతి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కార్యాలయంలో తిరుపతి డీఎం బాలాజీ, కార్గో జిల్లా ఇన్‌చార్జి సురేంద్రబాబుతో కలిసి ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కార్గో జిల్లా ఇన్‌చార్జి సురేంద్రబాబు పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో అవధాన సంగమం

తిరుపతి సిటీ: తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నాలుగు రోజుల జాతీయస్థాయి అష్టావధానం, శతావధానం, సహస్రావధానం చేస్తున్న అవధాన పండితుల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర శిక్షణ మంత్రిత్వ శాఖ, హర్యానా రిషి హుడ్ యూనివర్సిటీ, తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అవధానంపై యువతరానికి అవగాహన కల్పించి ప్రక్రియలో ప్రతిభావంతులు పాల్గొనేలా చేయడమే ఈ సదస్సు ఉద్దేశం. సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెల 14వ తేదీ వరకు జరగనుంది. తొలిరోజు వీసీ కృష్ణమూర్తి ఈ సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి శతావధాని ధూళిపాళ్ల మహదేవ మణి, రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు ఆచార్య కొంపెల్ల రామ సూర్యనారాయణ, రిజిస్ట్రార్ చల్లా వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా బ్రదర్‌హుడ్ డే



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ, అధ్యాపకులు

తిరుపతి సిటీ: ఎస్వీయూలో కన్యాకుమారికి చెందిన వివేకానంద కేంద్ర తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో సోమవారం బ్రదర్‌హుడ్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద కేంద్ర వారి స్పిరిచువల్ లైజింగ్ లైఫ్ డైమన్షన్ ఆఫ్ సాధన ఆఫ్ సర్వీస్ అనే ఇంగ్లిష్ గ్రంథం తెలుగు అనువాదాన్ని వీసీ రాజారెడ్డి ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1893 సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో వివేకానందుడు తన ప్రసంగంలో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని, తద్వారా విశ్వశాంతి కలుగుతుందని తెలిపారని గుర్తు చేశారు. ఈ అద్వితీయమైన వివేకానందుని ప్రసంగానికి విశ్వం దాసోహమై ఈ దినాన్ని ప్రపంచ బ్రదర్‌హుడ్ డేగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. వీకేకే తిరుపతి చాప్టర్ ప్రముఖ్ డాక్టర్ హరికృష్ణ, తెలుగు ప్రాంత సహ ప్రముఖ్ మారుతి మోహన్ రెడ్డి, అధ్యాపకులు నాగరాజశ్రీ, అమరేశ్వరి, ఆర్కే విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, సేంద్రియ వ్యవసాయదారుడు గంగాధర్, కౌటిల్య ప్రేమ్ పాల్గొన్నారు.

డీఆర్వోకు వీఆర్వోల శుభాకాంక్షలు



తిరుపతి అర్బన్: బాధ్యతలు చేపట్టిన డీఆర్వో పెంచల కిషోర్‌ను సోమవారం వీఆర్వోల సంఘం నేతలు కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. వీఆర్వోల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బాలాజీ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమంత్, తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్‌రాయల్ పాల్గొన్నారు.

సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం



జానపద నృత్య విభాగంలో ద్వితీయ బహుమతి అందుకుంటున్న ధర్మవరం హరిప్రసాద్ బృందం

తిరుపతి కల్చరల్: కళాకారులను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ కళలను పరిరక్షించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో చేపట్టిన 33వ జాతీయ స్థాయి శ్రీకృష్ణదేవరాయ సంగీత, సాహిత్య, నృత్యోత్సవాలు సోమవారం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవ సభలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ బోర్డు సభ్యుడు ఎం.మహీధర్‌రెడ్డి, జోష్ ప్రాపర్టీస్ ఎండీ ఈశ్వర్ ప్రకాష్, కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, దొడ్డారెడ్డి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి దిక్సూచి కళలు అని, కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ ఆదరిస్తున్న రంగస్థలి ప్రతినిధులు అభినందనీయులని కొనియాడారు. జాతీయ సంగీత, సాహిత్య, నృత్య పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు సామాజిక సేవాకర్తలు, కళా సేవకులు సి.దివాకర్‌రెడ్డి, కస్పాపద్మనాభన్, అక్కినపల్లి మునికృష్ణయ్య, శివాజినాయుడు, ధనశ్రీ శ్రీనివాస్, మస్తాన్‌ను సేవా రత్న అవార్డులతో సత్కరించారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, కార్యదర్శి కేఎస్.రాజా, బి.నారాయణ, ఆమూరి సుబ్రమణ్యం, సిద్దేంద్రశర్మ, కె.కేశవులురెడ్డి, నాథమునిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

పోటీల విజేతలు వీరే

శాస్త్రీయ బృంద నృత్య విభాగంలో తిరుపతికి చెందిన జతిస్ నృత్య కళాకారులు, ఆకివీడుకు చెందిన ఆమని బృందం, విశాఖపట్నంకు చెందిన నాట్యపరిమళ కళా బృందాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వారికి రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.3 వేలు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు ఇచ్చారు. జానపద బృంద నృత్య విభాగంలో తాడేపల్లె గూడెం కళాకారులు, ధర్మవరానికి చెందిన హరిప్రసాద్ కళా బృందం, శ్రీకాళహస్తికి చెందిన ఆశా కళా క్షేత్రం కళాబృందం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. శాస్త్రీయ భారతనాట్యం సోలో విభాగంలో పూర్వశ్రీ, జె.మోక్షిత, పి.జ్యోత్స్న ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, కూచిపూడి సోలో నృత్య విభాగంలో ఎ.చందన, ఎస్.షణ్ముఖశివాని, ఎస్.శరణ్యారెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. అలాగే జానపద సోలోలో జి.లాస్య, అనిల్‌కుమార్, నాగదుర్గాభవాని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. మరో ఐదుగురు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.

ఎస్వీయూలో విద్యనభ్యసించడం అదృష్టం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ సీటు సాధించి విద్యనభ్యసించే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వీఎస్ సత్యనారాయణ తెలిపారు. ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య, కళాశాలలోని వసతులు, ప్లేస్‌మెంట్స్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ దామోదరరెడ్డి, డీన్లు, అధ్యాపకులు నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శ్రీమురళి పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఎన్‌జీఓల వర్క్‌షాపు ప్రారంభం

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో సోమవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఎన్‌జీఓల రెండు రోజుల వర్క్‌షాపు ప్రారంభమైంది. ఇందులో ఎన్‌జీఓల ఫండ్ రైజింగ్, నిర్వహణ, సమస్యలను అధిగమించడం, కేంద్ర ప్రభుత్వ సహాయంపై చర్చించనున్నారు. తొలిరోజు సోమవారం పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్‌జీఓల ప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు.

మైలు రాయిని ఢీకొన్న కారు

పాకాల: మండలంలోని శంఖంపల్లి సమీపంలో సోమవారం కారు అదుపు తప్పి మైలు రాయిని ఢీకొంది. పోలీసుల కథనం మేరకు.. ఒంగోలు నుంచి బెంగళూరు వెళుతున్న కారు సుమారు ఉదయం 6 గంటల ప్రాంతంలో అదుపుతప్పి పూతపట్టు – నాయుడుపేట జాతీయ రహదారిలోని శంఖంపల్లికి సమీపంలోని అనంత ఆంజనేయస్వామి ఆలయం వద్దనున్న మైలు రాయిని ఢీకొంది. అనంతరం పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. కారు దెబ్బతినింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు పేర్కొన్నారు.

కనిపించని బంద్ ప్రభావం

- యథేచ్ఛగా హెరిటేజ్ సంస్థల విక్రయాలు
- చంద్రబాబు సంస్థలు వ్యాపారాలు చేసుకోవాలి మిగిలిన వారు నష్టపోవాలా అని స్థానికుల మండిపాటు



పనపాకం టోల్‌ప్లాజా వద్ద మూయని టీడీపీ మండల అధ్యక్షుడి దుకాణం

చంద్రగిరి: తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఉదయం నుంచి బంద్‌ను నిర్వహించేందుకు టీడీపీ నాయకులు ఆపసోపాలు పడ్డారు. దుకాణాలు, పాఠశాలలు, రవాణా వ్యవస్థలు యథావిధిగా కొనసాగడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. చంద్రబాబు సొంత మండలం చంద్రగిరిలో ఎక్కడా బంద్ ప్రభావం కనిపించకపోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. నారా భువనేశ్వరి, బ్రాహ్మణికి చెందిన హెరిటేజ్ ఫ్యాక్టరీ, కాశిపెంట్లలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన హెరిటేజ్ పార్లర్ యథేచ్ఛగా విక్రయాలు సాగించడంపైనా మండిపడ్డారు. మీరు సంస్థల ద్వారా వ్యాపారాలు సాగించాలి, ఇతరులు నష్టపోవాలా అని నిలదీశారు. దీంతో చేసేదేమీ లేక టీడీపీ నాయకులు తెల్లముఖాలు వేసుకుని వెనుదిరిగారు. తిరుమల నుంచి వారి గమ్యస్థానాలకు వెళ్లే ప్రయాణికులు కాశిపెంట్ల వద్ద హెరిటేజ్ పార్లర్ వద్ద ఆగారు. ఈ రోజు బంద్ కదా మీరు పాటించడం లేదా అని హెరిటేజ్ సిబ్బందిని ప్రశ్నించారు. 'మాకు బంద్ లేదు.. బొక్కా లేదు' అని సిబ్బంది చెప్పడంతో అవాక్కవ్వడం ప్రయాణికుల వంతైంది. ఇదిలా ఉండగా తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారంటూ గగ్గోలు పెడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడికి చెందిన దుకాణం సైతం పాకాలవారిపల్లి టోల్‌ప్లాజా వద్ద బంద్ పాటించకుండా వ్యాపారాలు సాగించడంపైనా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

హెచ్చరిక

గతంలో మనికొండ చక్రధర్ చౌదరి ఇచ్చిన వివిధ పత్రికా ప్రకటనలకు వివరణ

నా క్లయింట్లు 1). దాసరి ప్రభాకర్ మరియు 2). వి. మునిశంకర్ యాదవ్ (అంజనాద్రి సైకిల్ మార్ట్), ఆర్.సి. రోడ్డు, తిరుపతి, వాస్తవ్యులైన వీరిలో 1వ క్లయింటు దాసరి ప్రభాకర్ సంక్రమించి అతని హక్కు స్వాధీనానుభవంలో వుండు సర్వే నెం. 147/1లోని విస్తీర్ణం ఎ.2-16 సెంట్లు భూమిపై, సదరు దాసరి ప్రభాకర్ గతంలో W.P.No.817/2021గా Hon'ble High Court of A.P. నందు పిటీషన్ ను దాఖలు పరచడమైనది. సదరు గౌ॥ హైకోర్టు వారు తేది: 27-07-2023న తీర్పు ఇచ్చి ఉన్నారు. ఆ ఉత్తర్వులపై నా క్లయింటు దాసరి ప్రభాకర్ Writ Appeal S.R. No. 36232 of 2023 ను ఉత్తర్వులు జారీ చేసిన తేది నుండి 30 రోజులలోపే అనగా తేది: 04-09-2023న దాఖలు పరచినారు. మనికొండ చక్రధర్ చౌదరి చేయు తప్పుడు ప్రచారమునకు వివరణ, అతను మరియు వారి కుటుంబ సభ్యులు, తేది:16-03-1990న పత్రము నెం.4016/1990లోని సారాంశములన్నింటినీ కప్పిపుచ్చి, వారికి ఎటువంటి హక్కులు, అనుభవములు మరియు అధికారములు లేనప్పటికీ మరియు సదరు భూమిపై గౌరవ మైసూరు 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులో పరకాల స్వామి మఠంకు మరియు యన్. నరసింహారెడ్డికి R.A. No.593/2016 కేసు విచారణ జరుగుచుండగా, చక్రధర్ చౌదరి వారికి పరకాల మఠము అస్తులు నిర్ధారణ లేకపోయినప్పటికీ సదరు మనికొండ చక్రధర్ చౌదరి పరకాల మఠం పేరును ఉపయోగిస్తూ, తన యొక్క డబ్బు, రాజకీయ పలుకుబడి, మరియు ఆధ్యాత్మిక ముసుగులో, మఠం పేర్లతో స్వలాభం కోసం, అతను మరియు అతని యొక్క అనుచరులు కలిసి, ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ, మోసపూరితంగా ప్రజలను మభ్యపెట్టి, మాకు మరియు హాతీరాంజీ మఠం వారి మధ్య కేసు విచారణలో ఉండగా, **సదరు మనికొండ చక్రధర్ చౌదరికి ఎలాంటి హక్కులు, అనుభవములు మరియు అధికారములు లేనప్పటికీ హక్కులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేసుకుంటూ, ఉన్నత అధికారులను తప్పు దోవ పట్టిస్తూ, పరకాల మఠం వారికి సదరు సర్వే నెంబరులోని భూములపై ఎలాంటి సరియైన హక్కులు నిర్ధారణ కాకుండానే, మా యొక్క వ్యక్తిగత విషయాలపై జోక్యం చేసుకొని, మాపై తప్పుడు ప్రచారం చేస్తూ ఉన్నారు.** తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, అవిలాల లెక్క దాఖలా సర్వే నెం. 147/1లోని భూములపై ఎటువంటి న్యాయ నిర్ధారణ కాలేదు, కాబట్టి ఇక మీదట మా క్లయింట్లుపై తప్పుడు ప్రచారములు చేసినచో, సదరు మనికొండ చక్రధర్ చౌదరి మరియు వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

ఇట్లు వి. వెంకటసుబ్బయ్య, అడ్వకేట్
హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి, విజయవాడ

RBI లైసెన్స్ NO. UBD AP.563P | **ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్** | స్థాపితం: 1918
రిజిస్టర్డు కార్యాలయము: 23, జి.కార్ వీధి, తిరుపతి-517501
ఫోన్: 0877-6640634, 0877-2225159
Email:tcbl.tirupati@gmail.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (1) క్రింద జారీచేయబడిన
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(భవానినగర్ బ్రాంచ్)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 (SARFAESI Act 2002) క్రింద ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకం దారు సదరు చట్టము సందలి సెక్షన్ 13(2) రూల్ 3 ప్రకారము ఋణగ్రహీత అయిన **శ్రీ.యస్.సుబ్బరాయుడు, తండ్రి. యస్.సుబ్బరామయ్య,** డోర్ నెం.13-7-914/ G1, **తాత నగర్, కొర్లగుంట తిరుపతి - 517 501, వారికి** తేది:05.06.2023 న డిమాండ్ నోటిస్ జారీ చేస్తూ స్థిరాస్తి తనఖా రుణఖాతా ML నెం.8081 క్రింద ఋణబాకీ మొత్తము (తేది:30.05.2023 నాటికి) రూ.4,88,407/- (నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు మాత్రము)వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలతో సహా సదరు నోటిసు అందిన 60 దినములలోగా చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కనుక ఇందుమూలముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా, ఈ క్రింద కనబరచిన ఋణగ్రహీత/తనఖాదారుని స్థిరాస్తిని సదరు చట్టము సందలి సెక్షన్ 13(4) లో చదువదగు రూల్ 8(1) ననుసరించి ఈ దినము అనగా **తేది:11.09.2023 న(సోమవారము)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకొన్నారు.

ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించడం ఏమనగా క్రింద కనబరిచిన తనఖాలోని స్థిరాస్తికి సంబంధించి ఎవ్వరుగాని ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఒక వేళ అట్లు జరిపినను అవి ఋణగ్రహీత చెల్లించవలసిన ఋణ బాకీ **రూ.4,88,407/-** వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీల మొత్తముపై ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారికి గల అధీనమునకు (చార్జి) లోబడి వుంటాయి.

సదరు చట్టము సందలి సెక్షన్ 13(8) ననుసరించి నిర్దీత కాల వ్యవధిలోగా సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించి తనఖాలోని స్థిరాస్తిని విడిపించుకొనుటకు గల అవకాశమును ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది.

తనఖాలోని స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, తిరుపతి, సబ్-డిస్ట్రిక్ట్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్ మున్సిపల్ 22 వ వార్డ్ కొర్లగుంట, సర్వే నెంబర్.414/1A సందలి డోర్ నెంబర్. 13-7-914/G1,(అస్సెస్మెంట్ నెం.1012034987)గల, **ఇంటి విస్తీర్ణము** :తూర్పు-పడమర : అడుగులు 19/మీటర్లు 5.79, ఉత్తరం- దక్షిణం: అడుగులు 18/మీటర్లు 5.48 స్థలం: 38.00చదరపు.గజలు(Sq.yards) **గ్రౌండ్ ఫ్లోర్**:తూర్పు-పడమర:అడుగులు19/ మీటర్లు 5.79.,ఉత్తరం-దక్షిణం:అడుగులు18/మీటర్లు 5.48, **ఫస్ట్ ఫ్లోర్**: తూర్పు-పడమర : అడుగులు 19/మీటర్లు 5.79,ఉత్తరం-దక్షిణం: అడుగులు 18/ మీటర్లు 5.48, **2nd ఫ్లోర్**: తూర్పు-పడమర:అడుగులు 19/మీటర్లు 5.79,ఉత్తరం- దక్షిణం: అడుగులు 18/మీటర్లు 5.48, **ఇంటి హద్దులు** : తూర్పు: B.షెడ్యూలు ఆస్తి, పడమర: C.షెడ్యూలు ఆస్తి, ఉత్తరం: సందుదారి,దక్షిణం:సుబ్రమణ్యం గారి ఇల్లు, **బిల్డింగ్ ఏరియా**:342.00 చదరపు అడుగులు (sq.ft).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (1) క్రింద జారీచేయబడిన
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ప్రధాన కార్యాలయం బ్రాంచ్)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 (SARFAESI Act 2002) క్రింద ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకం దారు సదరు చట్టము సందలి సెక్షన్ 13(2)రూల్ 3ప్రకారము ఋణగ్రహీత అయిన **శ్రీ పి.బాలసుబ్రమణ్యం, MNo:157467/A, తండ్రి. పి.పాళాయం, డోర్ నెం.16-434, వేణుగోపాలపురం, రేణిగుంట - 517 520, వారికి** తేది:28.06.2023 న డిమాండ్ నోటిస్ జారీ చేస్తూ స్థిరాస్తి తనఖా రుణఖాతా ML నెం.21347 క్రింద ఋణబాకీ మొత్తము (తేది: 25.05.2023 నాటికి) రూ.9,79,747/- (తొమ్మిది లక్షల డెబ్బైతొమ్మిది వేల ఏడువందల నలభై ఏడు మాత్రము) వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలతో సహా సదరు నోటిసు అందిన 60 దినములలోగా చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కనుక ఇందుములముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా. ఈ క్రింద కనబరచిన ఋణగ్రహీత/తనఖాదారుని స్థిరాస్తిని సదరు చట్టము సందలి సెక్షన్ 13(4) లో చదువదగు రూల్ 8(1) ననుసరించి ఈ దినము అనగా **తేది:11.09.2023 న(సోమవారము)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకొన్నారు.

ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించడం ఏమనగా క్రిందకనబరిచిన తనఖాలోని స్థిరాస్తికి సంబంధించి ఎవ్వరుగాని ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఒక వేళ అట్లు జరిపినను అవి ఋణగ్రహీత చెల్లించవలసిన ఋణ బాకీ **రూ.9,79,747/-** వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీల మొత్తముపై ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారికి గల అధీనమునకు(చార్జి) లోబడి వుంటాయి.

సదరు చట్టము సందలి సెక్షన్ 13(8) ననుసరించి నిర్దీత కాల వ్యవధిలోగా సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించి తనఖాలోని స్థిరాస్తిని విడిపించుకొనుటకు గల అవకాశమును ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది.

తనఖాలోని స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా,శ్రీ బాలాజీ ఆర్.డి. తిరుపతి,రేణిగుంట సబ్-డిస్ట్రిక్ట్, రేణిగుంట మండలం, నెం.7 కరకంబాడి గ్రామలెక్కదాఖలా, రేణిగుంట గ్రామ పంచాయతీ 16వ వార్డు కు చేరిన వేణుగోపాలపురం హరిజనవాడ గ్రామ కంఠం సర్వే నెంబర్.395రులో సందలి డోర్ నెంబర్. 16-434,గల ఆర్.సి.సి.రూఫ్ ఉన్నటువంటి యింటికి హద్దులు మరియు కొలతలు:-**ఇంటివిస్తీర్ణము**: తూర్పు-పడమర: అడుగులు53'0"మీటర్లు (16.16)., ఉత్తరం-దక్షిణం:అడుగులు19'-0"మీటర్లు(5.79)., స్థలం:చదరపు. గజలు111.88 (Sq.yards), **ఆర్.సి.సి.గ్రౌండ్ ఫ్లోర్**:తూర్పు-పడమర:41'-0" అడుగులు లేక(12.50), మీటర్లు., ఉత్తరం- దక్షిణం :16'-0" అడుగులు లేక(4.88),మీటర్లు.,హద్దులు:తూర్పు: చిన్నపొలెం గారి యిల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: బంగారయ్య గారి యిల్లు, దక్షిణం: మల్లీశ్వరి గారి యిల్లు, **బిల్డింగ్ ఏరియా**:656.00 చదరపు అడుగులు (sq.ft).

తేది: 11.09.2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తిరుపతి | ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి

యూనియన్ బ్యాంక్ Union Bank of India | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** | రీజినల్ ఆఫీస్ : తిరుపతి
ఎస్ వి యు క్యాంపస్, తిరుపతి. ఫోన్ : 0877-2247979

స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు, ముఖ్యముగా ఋణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయడమేమనగా ఈ దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డు క్రెడిటార్ వారికి తనఖా/చార్జ్‌డ్ చేయబడి, అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనత చేసుకొనబడి "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై అమ్మకము చేయబడును. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ దిగువ చెప్పబడిన వారికి ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారులు నుండి బకాయి సొమ్ము వసూలు కొరకు ఈ అమ్మకం జరుపబడును. అమ్మకం తేది, రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి.

1) **బ్రాంచ్ పేరు, చిరునామా :** మంగళం బ్రాంచ్, 9-679, కరకంబాడి మెయిన్ రోడ్, మంగళం క్వార్టర్స్ ఎదురుగా, తిరుపతి-517507, టెలిఫోన్ నెం.0877-2282277.
ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా : 1.(ఎ). శ్రీమతి మేరుగు హేమా రాణి, భర్త. మేరుగు తులసీ రామ్, డి.నెం.6-12-17/బి2, కనకభూషణం లేఅవుట్, రెవెన్యూ వార్డు నెం.09, పద్మావతి పార్క్ దగ్గర, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. **ఆఫీసు చిరునామా :** శ్రీమతి మేరుగు హేమా రాణి, భర్త. మేరుగు తులసీ రామ్, ల్యాబ్ టెక్నీషియన్, మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్, స్విమ్స్, తిరుపతి, తిరుపతి జిల్లా-507501. 1(బి): శ్రీ మెరుగు తులసీ రామ్, తండ్రి : ఎమ్ వెంకటరత్నం, డి.నెం. 6-12-17/బి2, కనకభూషణం లేఅవుట్, రెవెన్యూ వార్డు నెం.09, పద్మావతి పార్క్ దగ్గర, తిరుపతి-517501.
సహ-పూచీదారు : 2. లేటు మోహల చెంగల్‌రాయులు మరణించినందున వారికి చట్టరీత్యా వారసులు, ఇంటి నెం.7-14, ఆరేపల్లి, రంగంపేట పోస్టు, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా-517102
బకాయి మొత్తం : తేది.31.07.2023 నాటికి రూ.22,83,943.95 పై. + వడ్డీ & ఇతర చార్జీలు :
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్-జిల్లా, చంద్రగిరి మండలం, నెం.71 ఆరేపల్లి రెవెన్యూ గ్రామ ఖాతాలో, ఆరేపల్లి గ్రామ పంచాయతీ, ముస్లిం వీధి రెసిడెన్షియల్ ఏరియా, డి.నెం.3-70/ఎ, సర్వే నెం.292/3 లో మొత్తం విస్తీర్ణం-777 చ॥అ॥లు లేదా 86.33 చ॥గ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం-660 చ॥అ॥లు, మొదటి అంతస్తు విస్తీర్ణం-486 చ॥అ॥లు, రెండవ అంతస్తు విస్తీర్ణం – 486 చ॥అ॥లుతో గల తో ఉన్న నివాసయోగ్యమైన భూమి మరియు భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు + రెండవ అంతస్తు) శ్రీమతి మేరుగు హేమా రాణి గారికి చెందినది.
హద్దులు : తూర్పు : వీధి, పడమర : వి. సూర్యభాన్ గారికి చెందిన ఇల్లు, ఉత్తరం : ఖాళీ స్థలం, దక్షిణం : ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ. 34,79,000.00 | **ధరావతు : రూ. 3,47,000.00**

2) **బ్రాంచ్ పేరు, చిరునామా :** యోగి మల్లవరం బ్రాంచ్, 11-166/8, నవ జీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ ఎదురుగా, యోగి మల్లవరం, తిరుచానూరు, తిరుపతి జిల్లా-517503, టెలిఫోన్ నెం.0877-6540501.
ఋణగ్రహీతలు / ప్రొప్రయిటర్ పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ శ్రీ సాయి శ్రీనివాస ఏజెన్సీస్, ప్రొప్రయిటర్ : దద్దాల సురేంద్ర చౌదరి, డి.నెం.7/108/4, పద్మావతిపురం, తిరుచానూరు రోడ్, తిరుపతి జిల్లా-517501. 2. శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి, తండ్రి : డి వెంకటరమణ నాయుడు, డి.నెం.6/సి-37/ఎ, రావిళ్లవారిపల్లి, పెద్దమల్లెల పోస్టు, రొంపిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా-517192.
మరొక చిరునామా: శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి, తండ్రి : డి వెంకటరమణ నాయుడు, డి.నెం.5-34 దగ్గర, భాస్కర్ నాయుడు కాలనీ, ముళ్ళపూడిగ్రామం, పాడిపేట పోస్టు, తిరుచానూరు, తిరుపతి జిల్లా-517503.
బకాయి మొత్తం : తేది.31.08.2023 నాటికి రూ.21,86,687.25 పై. + వడ్డీ & ఇతర చార్జీలు :
స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, రొంపిచెర్ల మండలం, రిచిలివారిపల్లి గ్రామ పంచాయితీ, పెద్దమల్లెల గ్రామ ఖాతాలో, రావిళ్లవారిపల్లి గ్రామం, రాజా వీధి, డి.నెం.5/సి-37/ఎ, సర్వే నెం. 1335/1 వద్ద 0.15 సెంట్లలో 990 చ॥అ॥లు విస్తీర్ణం గల నివాస భూమి మరియు అసంపూర్తిగా నిర్మించబడిన భవనం శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి గారికి చెందినది.
హద్దులు : తూర్పు : రోడ్, పడమర : తనఖాదారులకు చెందిన భూమి, ఉత్తరం : ఎమ్ జయరామానాయుడు గారికి చెందిన ఇల్లు, దక్షిణం : పి వెంకట రమణ గారికి చెందిన ఇల్లు.
రిజర్వు ధర : రూ. 10,48,000.00 | **ధరావతు : రూ. 1,04,000.00**

వేలం తేది మరియు సమయం : 13-10-2023 & మధ్యాహ్నం 12.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం. వరకు

10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో, వేలం ముగిసే ముందు చివరి 10 నిమిషాల లోపు బిడ్ వేసే ప్రతి సారి ఇ-వేలం ముగింపు 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన మరిన్ని ఇతర నియమ నిబంధనలకు తెలియజేసిన లింక్ https://www.ibapi.in సందర్శించగలరు.
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు చూడగలరు.

తేది : 11.09.2023, ప్రదేశం : తిరుపతి | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా